

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 9 జూన్ 2025 11 పేజీలు

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అను నేను...!







- అలుపెరగని పోరులో అనూహ్యంగా వరించిన మంత్రి పదవి
- రాజ్ భవన్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం
- ధర్మపురి నియోజకవర్గంలో సంబరాలు

సూర్య జగిత్యాల ప్రతినిధి

ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మంత్రి పదవి వరించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం మంత్రి అడ్లూరి పేరును ఖరారు చేయగా ఆయన ఆదివారం రాజ్ భవన్‌లో రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అడ్లూరికి మంత్రి పదవి కేటాయించిన విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు జగిత్యాల జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో 1986లో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నారు.

2లో

మహిళా సంఘాల ద్వారా
# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

- నేడు ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతా సభ
- హాజరుకానున్న ఎస్ హెచ్ జీ మహిళా సంఘాల సభ్యులు
- జిల్లాలో ఎస్ హెచ్ జీ మహిళాసంఘాల ద్వారా 470 కోట్ల విలువైన 2.2 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 190 వరి ధాన్యం కేంద్రాలు ఏర్పాటు
- మహిళా సంఘాలకు 6 కోట్ల కమిషన్ కేటాయింపు

సూర్య రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో రైతుల నుండి ధాన్యం సేకరణ జరిగింది. ఇందిరా మహిళా శక్తిలో పథకంలో భాగంగా మహిళా సంఘాలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి కింద వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు కోసం 190 కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మహిళ సంఘాల కు కేటాయించారు. అకాల వర్షాలు, వాతావరణ కారణాలతో రైతుల ధాన్యం (మిగతా 2లో)



కొండగట్టులో యువకుడు
# దారుణ హత్య



సూర్య మల్యాల

- ఉపాధి హామీ పథకం కందకంలో పూడ్చి పెట్టిన వైనం
- పోలీసుల అదుపులో అనుమానితులు

2లో

ఇందిరమ్మ ఇళ్లతో
# పేదవారి కల స్వప్నం

- పేదలకు అపన్న హస్తం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడలో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

సూర్య, వేములవాడ

వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇల్లుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ (మిగతా 2లో)



# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అను నేను...!

సూర్య జగిత్యాల ప్రతినిధి

**- విద్యార్థి దశ నుండే రాజకీయాల వైపు...**

అడ్లూరి విద్యార్థి దశ నుండే రాజకీయాల పట్ల ఆసక్తి కనబరిచారు. 1982 నుండి 85 వరకు గోదావరిఖని జూనియర్ కళాశాల ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ గా పని చేశారు.1986 నుండి 94 వరకు కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.1994 నుండి 96 వరకు కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా 1996 నుండి 2001 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2006లో ధర్మారం జెడ్పీటీసీ గా, లక్ష్మణ్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్మన్ గా,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు. 2009 నూతనంగా ఆవిర్భవించిన ధర్మపురి ఎస్సి రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఉప ఎన్నికల్లో పోటీ చేశారు. 2014 స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్‌ను ఓటమి అంచుల వరకు తీసుకువెళ్లి విజయం సాధించినా, నాటి అధికార ప్రభుత్వ ఒత్తిడికి అధికార యంత్రాంగం సాంకేతిక తదితర కారణాలు చూపెడితే లక్ష్మణ్ కుమార్ ఓడినట్టు ప్రకటించారు.తమ ఓటమిని సవాల్ చేస్తూ లక్ష్మణ్ కుమార్ హైకోర్టు నాశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో ఈవీఎం లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరవడానికి ఆదేశించే నాటి ప్రభుత్వ యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ తాళం " కీ" లేవు అనడంతో హైకోర్టు ఆదేశాలతో స్ట్రాంగ్ రూమ్ తాళాలు పగలగొట్టారు. ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు అందులో ఉండాల్సిన డాక్యుమెంట్స్ లేకపోవడంతో అప్పటి కలెక్టర్ ఈ అంశాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించింది. కేంద్ర ఎన్నికల సంఘ ప్రతినిధి ఈ సంఘటనపై విచారణ జరిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి సిట్టింగ్ ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి, కొప్పుల ఈశ్వర్ పై 22 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో లక్ష్మణ్ కుమార్ విజయం సాధించారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా కొనసాగు తుండగా అనూహ్యంగా రాష్ట్ర మంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించడం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యంగా ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.



# ఇందిరమ్మ ఇళ్లుతో పేదవారి కల స్వప్నం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆదివారం భూమి పూజ చేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో జిల్లా కలెక్టర్, నా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారని, ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి స్వంత ఇంటి కల సాకారం చేయడానికి 3500 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పేదలకు అపన్న హస్తం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. దశల వారీగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, త్వరలో భూమి లేని వారికి భూమి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తాం అన్నారు. మొన్నటి రోజున మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రుద్ర%శీ%గి వచ్చినప్పుడు అదనంగా 1750 ఇల్లు మంజూరి చేశారని, ప్రతి లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రతీ పేద వారి కల స్వంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుందని, వచ్చే దసరా దీపావళి మి స్వంత ఇంట్లో జరుపుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని పేర్కొన్నారు. రాజన్న ఆలయాన్ని, పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన ప్రణవ్ బాబు

సూర్య హుజురాబాద్



ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆదివారం ఆయన నివాసంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సమన్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసిందని, రాష్ట్రంలోనైనా, దేశంలోనైనా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని మరొకసారి రుజువైందని వారు అన్నారు.

## జి. వివేక్ కు మంత్రి పదవి రావడం పట్ల హర్షం

సూర్య హుజురాబాద్

రాష్ట్ర మంత్రివర్గంలో చెన్నూరు ఎమ్మెల్యే జి. వివేక్ కు మంత్రి పదవి రావడం పట్ల హుజురాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తండ్రి జి. వెంకటస్వామి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజాసేవలో ముందున్న వివేక్ కు కాంగ్రెస్ పార్టీ గుర్తించి మంత్రి పదవి ఇవ్వడం సంతోషకరమని, విశాఖ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం లో అనేక కార్యక్రమాలు చేశారని అన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ డిసిసి మాజీ అధికార ప్రతినిధి సొల్లు బాబు, మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, సొల్లు దశరథం, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, సునీత తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘాల ద్వారా రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

*(మొదటి పేజీ తరువాయి)*

ఉత్పత్తులు పాడవకూడదని ఉద్దేశంతో ఏప్రిల్ మొదటి వారంలో 242 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 42,119 రైతుల నుండి 625 కోట్ల విలువైన 2.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను రికార్డు స్థాయిలో కొనుగోలు చేశారు.

**- మహిళా సంఘాల ద్వారా 470 కోట్ల విలువైన ధాన్యం సేకరణ**

జిల్లాలో 190 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 470 కోట్ల విలువైన 2.2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 32,556 రైతుల నుంచి సేకరించారు. వీటిలో మొత్తం 190 కేంద్రాలు సేకరణ అనంతరం మూసివేశారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా



32,087 మంది రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయగా, 415 కోట్ల రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయి. మిగతా రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు త్వరలో జమ కానున్నాయి.

**- మహిళా సంఘాలకు 6 కోట్ల కమిషన్**

ఇందిరా మహిళా శక్తిలో భాగంగా దాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో భారీ సంఖ్యలో కేటాయించగా, కొనుగోలు సజావుగా పూర్తి చేశారు. ధాన్యం సేకరణ తుది దశకు చేరుకుంది. ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు సేకరించిన ధాన్యం ఒక క్వింటాలుకు రూ.32 కమిషన్ గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన జిల్లాలోని మహిళా సంఘాలకు దాదాపు 6 కోట్ల రూపాయల కమిషన్ కింద దక్కనుంది. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లాలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రత్యేకంగా సభను నిర్వహించనున్నారు.

# కొండగట్టులో యువకుడు దారుణ హత్య

సూర్య మల్యాల

మల్యాల మండలం ముత్యం పేట గ్రామం కొండగట్టులో గత వారం రోజుల క్రితం జరిగిన హత్య కొండగట్టులో కలకలం రేపింది. కొండగట్టుకు చెందిన ఉప్పు రమణా రెడ్డి (30) ఈ నెల 2న సోమవారం కొండ గట్టు బస్టాండ్ వద్ద ఓ ఫంక్షన్‌కు హాజరైన కొంతమంది యువకులతో వాగ్వాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. అయితే గొడవ కాస్త హత్యకు దారి తీసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రమణారెడ్డి హత్యకు గురైనట్లు గ్రామంలో జోరుగా చర్చ నడుస్తుండగా తాను మూడు రోజులుగా కనబడకపోవడంతో తన ఉప్పు నిరంజన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేయగా ఉప్పు రమణారెడ్డి కి కొంతమంది యువకులకు గొడవ జరిగినట్లు ప్రాథమికంగా తెలియ వచ్చింది. ఆ యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ఆ యువకులు రమణ రెడ్డి తలపై బండరాయితో మోదడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడని ఆ యువకులు తెలిపినట్లు సమాచారం. ఆ మృతదేహాన్ని కొండగట్టు మెట్ల దారి వెంబడ ఉన్న 100 రోజుల ఉపాధి హామీ పథకంలో తవ్విన





గుంతల్లో పూడ్చిపెట్టినట్లు తెలుపగా సీఐ నీలం రవి మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ శనివారం సాయంత్రం ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆదివారం ఉదయం ఘటన స్థలంలో గుంతను తవ్వి చూడగా మృతదేహం కనిపించినట్లు తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి అక్కడే తాసిల్దార్ పంచుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

**- విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తాం**

**- మల్యాల సిఐ నీలం రవి**

మృతుడి అన్న ఉప్పు నిరంజన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా ఉప్పు రమణారెడ్డిని కొంతమంది యువకులు హత్య చేసినట్లు నిర్ధారకు వచ్చినట్లు విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని సిఐ నీలం రవి తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

సూర్య హుజురాబాద్



నిరుపేదలకు మంచి విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు బడిబాట నిర్వహించగా ఆమె వారితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ లు, మధ్యాహ్న భోజనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు

సూర్య గంగాధర

పార్టీ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంతాపాన్ని ప్రకటించారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగి ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు సుంకె తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 9 జూన్ 2025




# సిరిసేడులో సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

## - పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, ఇల్లందకుంట**

2004-05 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో సుమారు 20 సంవత్సరాలు తర్వాత ఒకే వేదికపై కలుసుకొని, ఐక్యమత్యంతో అందరూ కలిసి సొంత డబ్బులతో పాఠశాల ఆవరణలో విద్య నేర్పిన గురువులతో "సరస్వతి దేవి విగ్రహావిష్కరణ" గావించినారు. ఆ తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆదివారం కలుసుకొని, ఆలింగనం చేసుకొని ఆత్మీయత పంచుకొని, ఆనందంగా గడిపారు. ఇన్ని రోజులు ఎక్కడో ఉన్నారో తెలియదు, ఊరుకోకరు ఉద్యోగరీత్యా, కుటుంబ బాంధవ్యాల రీత్యా, బాధ్యతలతో సతమతమయ్యే మిత్రులంతా 20 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరి బాధలు ఒకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు. స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో డ్యాన్సులతో అదరగొట్టేశారు. జన్మనిచ్చినద



తల్లిదండ్రులైతే.. తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి, జీవితానికి అర్థం చెప్పిన అప్పటి గురువుల (ఉపాధ్యాయుల) అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు, పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధునయ్య,జగన్మోహన్ రెడ్డి,సర్వోత్తమ్ రెడ్డి, రవీందర్ రెడ్డి,మంగళపల్లి సంపత్,విజయలక్ష్మి, అకినపల్లి శ్రీనివాస్,పద్మావతి,బుర్ర రమేష్, రావుల రాజేశం,లక్ష్మీనారాయణ,పూర్వ విద్యార్థులు మోటపోతుల తిరుపతి,అనగోని రాజు,గొల్లపల్లి శ్రీకాంత్,కురుమిళ్ల రాజు,డాక్టర్ కనుకుల రాజు, బీనవేన కుమార్,మర్రి తిరుపతి,మర్రి కిరణ్, బత్తిని మల్లేష్,బొమ్మిడి కిషన్,ఎర్రం రాము,కోడం రాజేశ్వరరావు, సింగిరెడ్డి సుమలత, నాగపురి మమత, తౌటు సతీష్, అనగోని సురేష్, నాగపురి సమ్మయ్య, ఎజ్జు సతీష్, భోగం రమేష్, భోగం సాయిరాం, బొమ్మడి రాజేందర్, దిడ్డి ప్రియాంక, దాసరి స్వప్న, రేణికుంట్ల మానస, వనమాల, సిరికొండ ప్రశాంతి, రజిత, ఆలేటి మానస, కొడారి అశోక్, వసంత, బైరెడ్డి సుమలత,ఎడ్ల మమత, సౌజన్య, జీవిత, జ్యోతి, మర్రి రజిత, సంధ్య, శారద, కలాల స్వప్న, వట్టేపల్లి రూప్నీ, విజయ, రౌతు కళ్యాణి, కోడూరి కవిత, సరిత, సంధ్య, గోనే స్వప్న, పొన్నాల మమత, వంగ దేవేంద్ర, కల్లెపెల్లి సునీత,ఎజ్జు రజిత, గుండారపు మమత తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి నూతన ఎస్ఐని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**సూర్య, చందుర్తి**





చందుర్తి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన ఎస్ఐ రమేష్ ను చందుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమని అన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిరోజు నిఘా ఉంటుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## సిరిసిల్లలో 14,15,16న సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య

**సూర్య, ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 14,15,16 తేదీల్లో సి పి ఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించతలపెట్టినట్లు సి పి ఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య ఆదివారం ఇల్లంతకుంట లో కరపత్రం ఆవిష్కరణ చేశారు.జిల్లా నలుమూలల నుండి ఎంపిక చేయబడిన వారికి దాదాపుగా 200 మంది ముఖ్య నాయకులు రాజకీయ శిక్షణ పొందుతారని అన్నారు.సిపిఎం పార్టీ కార్మిక, కర్షక, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే వీర్నపల్లి, గర్జనపల్లి, మరిమడ్ల, చందుర్తి గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాల కోసం ప్రభుత్వంపై పోరాటం నిర్వహించి విజయం సాధించినట్లు, ఇల్లంతకుంట మండలం రామోజీపేట, ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో దళిత కుటుంబాలపై అగ్రవర్ణాలు చేసిన దాడులకు వ్యతిరేకంగా పోరాడి ఆ గ్రామాల ప్రజలను చైతన్యం చేసి కేసులకు భయపడకుండా ఉద్యమాన్ని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. పేద ప్రజల పక్షాన అండగా వుండి పోరాడే పార్టీ సిపిఎం అని,శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయ స్థాయి స్కాలర్షిప్‌కి విద్యార్థినీల ఎంపిక

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిపల్లికి చెందిన విద్యార్థినులు టి గంగాజల, డి.హంసినిలు జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కి ఎంపిక అయ్యారు. వీరికి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం 12,000 ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయబృందం,మాజీ సర్పంచ్ మల్లేశం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్యలు అభినందించారు.

## నూతన ఎస్సైని కలిసిన ఎన్.హెచ్.ఆర్.సి సభ్యులు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎస్సై సిరిసిల్ల అశోక్ ను ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నాడి సత్యనారాయ ణరెడ్డి, ఇల్లంతకుంట మండల చైర్మన్ కాశిపాక శ్రీనివాస్ లు ఆదివారం మర్యాద పూర్వకంగా శివుని విగ్రహాన్ని అందజేసి, శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు జనరల్ సెక్రెటరీ పెనికాశి మనోహర్, జాయింట్ సెక్రెటరీ మనోహర్,సంయుక్త సెక్రెటరీలు నారెడ్డి రాజశేఖర్ బాబులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైవారితో మాట్లాడుతూ సమస్యల మీద నేరుగా వచ్చి కలవండిని అన్నారు. సానుకూలంగా స్పందించడంతో ఎన్.హెచ్.ఆర్.సి సభ్య బృందం సంతోషం వ్యక్తం చేశారు.

## తడగొండలో పోచమ్మ బోనాలను గ్రామస్తులందరూ ఘనంగా నిర్వహించారు

**సూర్య, బోయినపల్లి**



పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గత వారం క్రితం విగ్రహ ప్రతిష్ఠాపనా కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులందరూ పోచమ్మ తల్లికి బోనాలు తీసేందుకు ఏకమై ఆదివారం పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఊరు ఊరంతా బోనాలు తీయడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డిలు పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాన్ని అందచేశారు. పోచమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా మహిళలు ఉపవాసంతో నెత్తిన బోనం ఎత్తుకొని బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య శివసత్తుల పూనకాల మధ్య డప్పు చప్పుల మధ్య పోచమ్మ ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. పిల్ల పాపలు చల్లగా ఉండి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట బాగుండాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**సూర్య, రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ప్రస్తుత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో స్నేహితులు పదో తరగతి వరకు కలిసి ఉంటారని, వారి బంధం విడదీయలేనిదని అన్నారు. అనంతరం వారికి విద్యాబోధనలందించిన అప్పటి ఉపాధ్యాయులను శాలువతో సన్మానించి ప్రతి ఒక్కరు గురువులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలాంటి గురువులతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరిపెల్లి అత్తయ్య రవికంటి పవన్ కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్కపేట ఉచిత వైద్య శిబిరం

**సూర్య, కోనరావుపేట**





కోనరావుపేట మండలం మల్కపేటలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్, మున్నూరు కాపు సంఘం సంయుక్తంగా ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికి పైగా బిపి, షుగర్, సీబీపీ, ఈసీజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించారు.మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ రాంపాల్ జనరల్ ఫిజీషియన్ వైద్య సేవలు అందించగా, మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు 24/7 అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, లక్ష్మీ రాజం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం మండల కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా దోమకొండ కృష్ణకాంత్ యాదవ్



**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట యాదవ సంఘం మండల కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులతో కలిసి మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బొంగు మల్లేశం యాదవ్, కోశాధికారి గొడుగు దేవయ్య, ఉపాధ్యక్షులు ఎక్కాలదేవి చెంద్రం, చెరుకూరి అనిల్, అగ్గిది పోషయ్య, చేకూటి మహేష్, సంయుక్త కార్యదర్శి మెండే శ్రీనివాస్, సలహాదారులు కావేటి బాలమల్లు, ఘనపురం బిక్షపతి, కార్యవర్గ సభ్యులు పెంబర్తి వెంకటి, నాయిని రమేష్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులను సంఘ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### అంబేద్కర్ ఆశయాలను

# ఆచరించడమే నిజమైన దేశ సేవ

### - రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ మెట్టు ప్రకాష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అంబేద్కర్ ఆశయాలను ఆచరించడమే నిజమైన దేశ సేవ అని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ మెట్టు ప్రకాష్ అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిక్కీ జిల్లా కన్వీనర్ నల్ల శ్యామ్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం ఈ కార్యక్రమం లక్ష్యంగా ప్రతి ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా దళిత విద్యార్థులకు ఆర్థికంగా సహకరించాలని భవిష్యత్ తరాలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. బత్తుల ప్రదీప్,నర్ర రాజేందర్ యూత్ జిల్లా అధ్యక్షులు, చిత్తారి ప్రభాకర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, మ్యాదరి శ్రీహరి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి, తెలంగాణ శక్తి పత్రిక ఎడిటర్ ఆనంతుల కాంతారావు,పొనగంటి రాజారత్నం, పొనగంటి రాజన్న దాసరి లక్ష్మణ్ మాజీ సర్పంచ్, సంకె మహేష్,బొల్లం రమేష్ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు, భూపెల్లి రాజేష్, కండ్ల చిన్న లక్ష్మణ్, బూరుగుల ప్రకాష్, దాసండ్ల కమలాకర్, అశోక్, దాసరి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## సైనిక గ్రూప్ జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా పంచతి బాలరాజు నియామకం

**సూర్య,రాయికల్**



జగిత్యాల జిల్లాలో నిరుపేద కుటుంబాలకు ఉదయం ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి జగిత్యాల జిల్లా సైనిక గ్రూప్ ఇంచార్జ్‌గా పంచతి బాలరాజును నియమించారు.రెండు తెలుగు రాష్ట్రాలలో మధ్య తరగతి కుటుంబానికి చెందిన సెంట్రల్ గవర్నమెంట్ జాబ్స్ & స్టేట్ పోలీస్ జాబ్స్‌కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రతిరోజు చదువుకోవడానికి పిడిఎఫ్,అలాగే జిల్లా వారీగా బుక్స్, షూస్,డొనేట్ చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న సైనిక గ్రూప్ నుంచి ఇప్పటిదాకా 175 మందికిపైగా భారత సైన్యంలో ఉద్యోగాలు సాధించడం జరిగింది.అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లాలకు ప్రతి జిల్లా నుంచి ఒక ఇన్చార్జి నియమించడం జరిగింది. అదే విధంగా కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన పంచతి బాలరాజు ను జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నుంచి స్టేట్ పోలీస్ జాబ్స్,ఆర్మీ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్స్‌కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఎవరైనా ఉంటే తన ఫోన్ నంబర్ 8008040184 నెంబర్ కు వాట్సాప్ లో మీ పూర్తి డీటెయిల్స్ పంపించాలని,సైనిక గ్రూప్ లో యాడ్ చేయడం జరుగుతుందని,బుక్స్ షూస్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏర్పాటు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌ను ఆదివారం ఏర్పాటు చేశారు. షటిల్ బ్యాడ్మింటన్ తెలంగాణ చాంపియన్షిప్ 2025ను పురస్కరించుకొని స్టేట్ చాంపియన్షిప్ కొరకు క్రీడాకారులను ఎంపిక చేయడం కొరకు జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 ను ఈనెల 14, 15 తేదీల్లో జగిత్యాల క్లబ్ లో నిర్వహించుటకు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లో పాల్గొనే అవకాశం కల్పించబడుతుంది. జగిత్యాల జిల్లా ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ అయినందున విద్యార్థులు క్రీడాకారులు ఈ అవకాశం వినియోగించుకోవలసిందిగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ డి రామకృష్ణారావు, జనరల్ సెక్రెటరీ పి రామ్మోహన్రావు, ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జి వెంకటరమణ, కోశాధికారి సిహెచ్ మహేందర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు ఏ విజయ్ కుమార్, వి కిషోర్ కుమార్, డి మహేష్, ఎస్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ నూతన మంత్రుల నియామక ఎంపిక అభినందనీయం

**- బిసి, ఎస్సీ వర్గాలకు సముచిత స్థానం కల్పించడం హర్షనీయం**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిని ఎంపిక చేసి, బీసీ ఎస్సీ సామాజిక వర్గాలను గుర్తించి అత్యంత ప్రాధాన్యత కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన మంత్రులుగా నియామకమైన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, మేరు కుల సంఘం అధ్యక్షుడు రాపర్తి వినోద్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళనం

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05లో పదవతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మెళ్ళనం అదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొన్నారు. అనతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆపాత మధురలను గుర్తుచేసుకొన్నారు. తమ అనుభవాలను ఒకరిని ఒకరు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పుర్వవిధ్యర్దులు పాల్గొన్నారు.



## ఇలా అయితే రోగాలు రావా...? పరిశుభ్రత పాటించారా...?

**సూర్య కొడిమ్యాల**





కొడిమ్యాల మండలం ఆదివారం.నల్లగొండ గ్రామంలో గల లక్ష్మి నర్సింహా స్వామి గుడికి నిత్యం వందలమంది భక్తులు మొక్కులు చెల్లించుకోడానికి వస్తుంటారు వారి సౌకర్యర్థం నిర్మించిన తాగునీటి ట్యాంక్ దగ్గర పరిసరాలు అపరిశుభ్రంగా, కుళ్ళిపోయిన కోళ్ల వ్యర్థల వల్ల వచ్చే భరించలేని దుర్వాసన వల్ల నీరు తాగడానికి కాదు కధ. వారి ఇతర అవసరాలకు సైతం వాడుకోలేని విధంగా పరిస్థితి ఉందని కోళ్ల వ్యర్థలు సైతం విచ్చలవిడిగా పడేయడం వల్ల కుక్కలు బెడద ఉందని వచ్చిన ఆలయానికి వచ్చిన భక్తులు తెలియజేశారు. ఆలయనికి సంబంధించిన అధికారులు తక్షణమే స్పందించి ఆలయ పరిసరాలు శుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.లక్ష్మి నర్సింహాస్వామి గుడికి ప్రతిఏడాది వస్తుంటామని భక్తుల సౌకర్యర్థం నిర్మించిన తాగు నీటి ట్యాంక్ వద్ద కుళ్ళిన కోళ్ల వ్యర్థల వల్ల అనారోగ్య సమస్యలు వాటిల్లే అవకాశం ఉందని భక్తుల నుండి వివిధ రకాల టికెట్‌ల రూపేణ డబ్బులు తీసుకుంటున్న క్రమంలో తగిన శుభ్రత కూడ పాటించాలని సంబంధిత అధికారులు స్పందించి భక్తుల సౌకర్యర్థం వసతుల వద్ద శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



**భక్తుడు**
**వోడ్నాల సాయి,**
**తిరుమలాపూర్ గ్రామం**

## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు


**సూర్య జగిత్యాల ప్రతినిధి**




తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో 16 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, హరి ఆశోక్ కుమార్ ,పి.హన్మంత రెడ్డి లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై మాట్లాడుతూ కార్యాలయాల్లో,కంపెనీల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగినులు ఎవరైనా వేధింపులకు గురైతే ధైర్యంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. నిందితులకు రూ.50 వేల జరిమానాతో పాటు పదోన్నతులు నిలిపివేయడం, సస్పెన్షన్,కు కమిటీ సిఫార్సు చేస్తే జిల్లా అధికారి అమలు చేస్తారన్నారు.బాధిత మహిళ క్రిమినల్ కేసు పెట్టాలని కోరితే ఆమెకు అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు. సఖి కేంద్రంను వినియోగించుకోవాలన్నారు. ఈ సదస్సులో రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి,శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, మహిళా సంఘాల జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మీ, బైరి రాధ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య మల్లాపూర్**



పేదలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో మెట్‌పల్లి పట్టణంలోని మాతృశ్రీ మెటర్నటి, పిల్లల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డా.పాపన్న భారతి రాణి స్త్రీల వ్యాధుల నిపుణురాలు, డా.పాపన్న రాజ్ కుమార్ పిల్లల వైద్య నిపుణులు సుమారు 150మందికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్య ఎదుగుదలకు వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పోషకాహారం తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 9 జూన్ 2025 5


# కార్మిక రాజ్యం కోసం పోరాడుదాం...

- దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులను మోడీ ప్రభుత్వమే కారణం
- టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం

**సూర్య-గోదావరిఖని:** కార్మిక రాజ్యం కోసం కార్మికులు ఏకతాటి పైకి వచ్చి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడి ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో టియుసిఐ పెద్దపల్లి జిల్లా మహాసభ జరిగింది. ముందుగా పట్టణం లోని ప్రధాన చౌరస్తా వద్ద గల పోచమ్మ గుడి నుంచి ప్రెస్ క్లబ్ వరకు పెద్ద ఎత్తున కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సూర్యం హాజరై మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న నలభై మూడు కోట్ల మంది కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇందులో భాగంగానే కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్పుదం జరిగిం దని, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులపై కూడా దాడి కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ దేశంలో పేదరికాన్ని, నిరు ద్యోగాన్ని, ఆకలి చావులను మోడీ ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అన్నారు. రాజ్యాంగ సంస్థలను సైతం కుటిల బుద్ధితో నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం కుట్రలను కార్మికులు అర్థం చేసుకోవాలని కోరారు. కార్మికోద్యమాలను మరింతగా బలోపేతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందుకోసం కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామ య్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పరిపాలన అంటూ ఉత్తర కుమారుడిలా ప్రగల్భాల్ పలు కుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి సంబంధించి కనీస వేతనాల జీవోలను గెజిట్ చేయకుండా అడ్డుపడుతుండడాన్ని ఆయన తీవ్రంగా గర్హించారు. గత ప్రభుత్వ విధానాలను నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తూ పరి శ్రమ అధిపతులకు, పెట్టుబడిదారులకు అను కూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం లో అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉందని, బూటకపు ఎన్కౌంటర్ల పేరిట దేశంలో మారణ హోమాన్ని మోడీ ప్రభుత్వం సృష్టిస్తోందని ఆరోపించారు. బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేసి కనీసం శవాలను సైతం




ఇవ్వకుండా అత్యంత హీనంగా వ్యవహరించడం పట్ల ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఎన్కౌంటర్లు లేని ప్రజాస్వామిక తెలంగాణ కోసం కలలు కన్న తెలంగాణ సమాజం మరో దఫా పోరాటానికి ప్రజలు, కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, మంచిర్యాల జిల్లా పార్టీ కార్యదర్శి జాడి దేవరాజ్, గుమ్మడి వెంకన్న, పెంద్యాల రమేష్, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, గూడూరు వైకుంఠం, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, తూళ్ల శంకర్, కలవల రాయమల్లు, బుషిపాక దేవయ్య, మాట్ల సమ్మ య్య, పులిపాక రాజేందర్, జి.నరేష్, కోడిపుం జుల లక్ష్మి, మాటేటి పోషం చిలక రాజు తీగుట్ల రాములు, పెండ్యాల ఓదెలుతో పాటు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు లాభదాయకమైన పంటలను సాగు చేయాలి

**సూర్య ఎలిగేడు:** గ్రామాల్లోని రైతులు లాభదాయకమైన పంటలను సాగు చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించాలని వ్యవ సాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆదివారం ఎలిగేడు, నర్సాపూర్, దూళికట్ట గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల శాస్త్రవేత్తల ఆధ్వ ర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్య క్రమంలో భాగంగా వ్యవసాయ పంటలతో పాటు అధిక ఆదాయాన్నిచ్చే పంటల సాగుపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భాస్కరరావు మాట్లాడుతూ దేశం మరియు రాష్ట్రంలో నూనె పంటల సాగు తక్కువగా ఉన్నం దున ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం నూనె దిగు మతి కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాయని చెప్పారు. దీనిని అధిగమించేందుకు రైతులు



అధిక నూనె దిగుబడినిచ్చే ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని కోరారు .దీనికోసం ప్రభుత్వాలు సబ్సిడీని ఇస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని, ఆయిల్ ఫామ్ సాగులోని మెలకువలను వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. వినోద్ కుమార్ మాట్లాడు తూ కృషి విజ్ఞాన కేంద్రము ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. డా.కిరణ్ పెళ్లి మాట్లాడుతూ వివిధ పంటలలో రసాయన ఎరువులను భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా వాడి పెట్టుబడిని తగ్గించుకోవాలని సూచించారు.అనంతరం డైరెక్టర్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ నుంచి వచ్చిన శాస్త్రవేత్త డాక్టర్. శ్యాంసుందర్ పాల్ మాట్లాడు తూ వ్యవసాయంతో పాటు కోళ్లు కూడా పెంచు కొని అధిక ఆదాయం పొందవచ్చని వాటి మెలకువలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఉమాపతి మాట్లాడుతూ వ్యవసాయంలో అమలవుతున్న పథకాలు, పంటలు, విత్తనాల గురించి అవగాహన కల్పించారు. మండల ఉద్యానాధికారి ఎస్.మహేష్ మాట్లాడుతూ ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పూల సాగులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతు సోదరులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## సిమెంట్ కంపెనీ కార్మికులతో "అడ్లూరి "అనుబంధం

**సూర్య పాలకుర్తి**

రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరిలక్ష్మణ్ కుమార్కు మండలం లోని అల్ట్రాటెక్ (కేశోరాం) సిమెంట్ కంపెనీతో కార్మికులతో సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆయన మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టడం పట్ల కంపెనీలోని కార్మికులు ప్రస్తుత కార్మిక సంఘాల నాయకులు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. 2000 సంవత్సరంలో అట్లూరి లక్ష్మణ్ కుమార్ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షునిగా ఒకసారి గౌరవ అధ్యక్షునిగా మరోసారి పనిచేశారు. కంపెనీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఆయన నేర్పుతో అటు యాజమాన్యంతో ఇటు కార్మికులను సమన్వయం చేసుకుంటూ పలు డిమాం డ్లను పరిష్కరించిన సందర్భాలు లేకపోలేదు. కార్మికులు "లచ్చన్నగా" పిలుస్తూఎంతో ఆయనతో అను బంధాన్ని పెంచుకున్నారు. పాలకుర్తి మండ




లంలోని పలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నాయకులతో ఆయ నకు ఇప్పటికీ సత్సం బంధాలు ఉన్నాయి. ఆయన ధర్మపురిలో పోటీ చేసిన పుడు ఇక్కడ ఉన్న పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆయన గెలుపు కొరకు రోజుల తరబడి ప్రచారాన్ని నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. ఆయ నతో పాటు యూనియన్లో అప్పుడు పని చేసిన పలువురు నాయకులు, ప్రస్తుత నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి పరిషవేణి శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయనను అభినందించేందుకు హైదరాబాదుకు పయనమయ్యారు.

## రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్

- సంబరాల్లో మునిగి తేలిన అభిమానులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిథి**



తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రివర్గంలో చోటు లభించగా ఆదివారం హైదరాబాద్ రాజ్ భవన్ దర్బార్ హాలులో 12:19 నిమిషాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వివేక్తో రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. 'గడ్డం వివేక్ వెంకటస్వామి అనే నేను రాష్ట్ర మంత్రిగా' అంటూ తొలిసారి మంత్రిగా వివేక్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన తండ్రి స్ఫూర్తితో ప్రజలకు సేవ చేస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర మంత్రిగా వివేక్ ప్రమాణ స్వీకారం చేసిన సంద ర్భంగా ఆయన అభిమానులు, అనుచరులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్ వెంకటస్వామిని పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు రాజ్ భవన్ లో కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.సీనియర్ నాయకులు సజ్జత్, బండారి సునీల్ గౌడ్, గంగుల సంతోష్, కోలా అనిల్, నల్గొండ కుమార్ గౌడ్ ఉన్నారు.

## ఎస్సై సాయి కృష్ణారెడ్డిని ఆశీర్వదించిన నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఊషన్నపల్లి గ్రామానికి చెందిన ఎస్సై మేడిద సాయి కృష్ణారెడ్డి- యోగేశ్వరీ రెడ్డి వివాహానికి హాజరై పలువురు నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ ఎంపీపీలు ఈద రాజమ్మ సత్యనారాయణరెడ్డి, బాలే మల్లేశ్వరి సమ్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొను కటి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్,మాజీ ఎంపీటీసీ కదురు మానస సతీష్, సింగిల్ విండో డైరెక్టర్లు ముస్కు శ్రీనివాస్, ముస్కు తిరుపతి, సీనియర్ పాత్రికేయులు రావి కోటేశ్వర్ లింగం, బాలే శివ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కు మధుకర్, గ్రామ పంచాయతీ కారోబార్ విట్టం సంపత్,నాయకులు కూస సతీష్, ఆవుల రామన్న, ఆవుల తిరుపతి ,కొండ శీను, మంద రాజిరెడ్డితో పాటు ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ మహిళ కానిస్టేబుల్కు సన్మానం

**సూర్య ఓదెల**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో మహిళ కాని స్టేబుల్గా పని చేసి విద్యా శాఖలో స్కూల్ అసిస్టెంట్గా ఉద్యోగం



సాధించిన సూత్రపు లావణ్యను సన్మానించారు. ఆదివారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసు నుండి టీచరుగా ఎంపి కైన లావణ్యను ఘనంగా సన్మానించి సత్కరించారు. సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగంలో పని చేస్తూ టీచర్గా ఉద్యోగం సాధించడం ఎంతో గొప్పతనమని, మహిళా పోలీస్ కానిస్టేబుల్ గా స్థానిక స్టేషన్లో విధులు నిర్వహించిన లావణ్య ఎంతో నమ్మకం, మంచి పేరు ప్రతిష్టలు సంపాదిస్తూ అందరి మన్ననలు పొందడం అభినందనీ యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు లావణ్య మిత్ర బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుని మృతి

## భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్నారన్న పట్టణ అధ్యక్షుడు

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల స్థాయి కార్యశాల స్థానిక BMS కార్యాలయంలో నిర్వహించడం జరిగింది 8వ కాలనీ మండల పట్టణ అధ్యక్షుడు ఆకుల శశికుమార్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ 11సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిరంతర కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టింది రాబోయే రోజుల్లో మండలంలో చేపట్టే కార్యక్రమాల గురించి డివిజన్ల వారీగా చేపట్టే కార్యక్రమాల గురించి చర్చించటం జరిగింది. ప్రపంచ లోనే భారత్ 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించిందన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంగా సాకారం దిశగా ఎన్నో సాహసోపేత నిర్ణయాలకు భారత్ అడుగులేస్తోందన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమయిన సందర్భంగా భారత ఆర్మీ త్రివిధ దళాల కీర్తిని ప్రజలకు తెలియజేయాలని సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు మారేపల్లి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, పొట్ల వెంకటి,ఆకుల కుమార్ గౌడ్, sk పాషా,గంధం శంకర్,అనిల్ కుమార్, అంకం కుమార్ ,దూడపాక కుమార్, చొప్పరి లక్ష్మీ నారాయణ,మండ సాయి ప్రణీత్, చెన్నూరి రమేష్ గౌడ్,ముదాం సత్తయ్య,మహిళా నాయకురాలు మీనుగు మనోహర లు పాల్గొన్నారు.

## అడ్రియాల గనిలో 4వ ప్యానెల్ లో బొగ్గు ఉత్పత్తిపై యాజమాన్యం దృష్టి

**-త్వరలో హైడ్రాలిక్ చాక్ లు తరలించడానికి సన్నాహాలు -లాంగ్ బాల్ యంత్రాలను మరమ్మతులు చేస్తున్న జెమ్ కో కంపెనీ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశంలోని అతిపెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గనిలో ఒకటవ సీమ్ లోని 4 వ ప్యానెల్ లో బొగ్గు ఉత్పత్తి పై యాజమాన్యం దృష్టిసారిం చింది. అన్ని భూగర్భ గనులకు భిన్నంగా ఈ గనిలో 120 మీటర్ల లోతులో ఓసీపీ-2 క్వారీలో పంచ్ ఎంట్రీలు ( సొరంగాలు) తవ్వి ఇక్కడ నుంచి బొగ్గు ఉత్పత్తి తీస్తున్నారు. 2010-15 వ సంవత్సరం మధ్య గనిని తవ్వి, 15-10-2015 లో రూ. 1250 కోట్ల తో ఈ గనిని ప్రారంభించారు. అత్యాధునిక హై కెపాసిటీ కలిగిన లాంగ్ వాల్ యంత్రాలతో బొగ్గును తొలిచి, ఉత్పత్తి సాధిస్తారు. ఇప్పటివరకు ఒకటో సీమ్ లో 3 వ ప్యానెల్ లో 10 మిలియన్ టన్నుల బొగ్గును తీశారు. 3వ ప్యానెల్ ను 23/7/2021న ప్రారంభించి, ఫిబ్రవరి 2025 లో ముగించేశారు. సుమారు 3.40 మిలియన్ టన్నుల బొగ్గు తీశారు. ఇక 4వ ప్యానెల్ లో బొగ్గు తీయాలంటే ముందుగా 3వ ప్యానెల్ లో ఉన్న 145 హైడ్రాలిక్ చాక్ సపోర్ట్ లను ( ఒక్కొక్క చాక్ 1150 టన్నుల బరువును ఆపుతుంది) తరలించవలసి ఉంటుంది. 3 వ ప్యానెల్ లో 5.5 మీటర్ల పొడుగు, 3.5 మీటర్ల ఎత్తులో, ఒక్క మీటర్ మందంతో గోడ నిర్మించారు. 3వ ప్యానెల్ గోడలను జూన్ 15వ తేదీ వరకు కూల్చివేస్తారు. ఇందులో ఉన్న హైడ్రాలిక్ సపోర్ట్ లను తరలించే కార్యక్రమం ప్రారంభిస్తున్నారు. ఇక భారీ యంత్రం షేరర్ ను ఆర్జీ-2 వర్క్ షాప్ లో ఏ.ఎఫ్.సి, బి.ఎస్.ఎల్ , పవర్ ప్యాక్ పంపులు, ఎలక్ట్రికల్ ట్రాన్సిషన్ స్విచ్ లు, లోడ్ సెంటర్ యంత్రాలను 10 ఏ ఆవరణలో మరమ్మతులను జేమ్ కో కంపెనీ నిర్వహిస్తుంది. సుమారు 9 వేల టన్నుల కెపాసిటీ కలిగిన యంత్రాలన్నింటిని నాలుగు నెలలో 4 వ ప్యానెల్ కు తరలిస్తారని జీఎం కొలిపాక నాగేశ్వరరావు, ఏజెంట్ కోడం జనార్ధన్ తెలిపారు.4 వ పానల్ లో 1.70 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి అడ్రియాల గని 4 వ ప్యానెల్ లో 1.70 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి సీ.అండ్.ఎండీ నునా వత్ బలరాం, డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారా యణ (ఆపరేషన్), కొప్పుల వెంకటేశ్వర్లు (పీ అండ్ పీ), డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం) ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. అన్ని గనుల కన్నా ఈ గని పై యాజమాన్యం ఎక్కువ దృష్టి సారిస్తోంది. 4 వ పానెల్ లో 10 మీటర్ల ఎత్తులో బండరాయి రావడంతో బొగ్గు నిల్వలు తగ్గిపోయాయి. 1183 మీటర్ల పొడుగు ఐ 3.5 మీటర్ల ఎత్తు ఐ 250 మీటర్ల అడ్డం (ఫేస్) తో ప్యానెల్ ఉండగా, ఇందులో 1.70 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని జీఎం కొలిపాక నాగేశ్వరరావు , ఏజెంట్ కోడం జనార్ధన్ తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలో బొగ్గు తీస్తామని వారు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో యువకుని మృతి

**సూర్య, పాలకుర్తి.**

బసంత నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన బొమ్మగాని తిరుపతి( 32)విద్యుత్ షాక్ తో ఆదివారం మృతి చెందాడు. మృతుని భార్య బొమ్మగాని రేణుక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో 10 సంవత్సరాల క్రితం తమకు పెళ్లయిందని ముంజంపల్లిలో ఉంటున్నామని తెలిపారు. ఆదివారం తన కొడుకు కు ట్రిమ్మింగ్ మిషన్ తో కటింగ్ చేసేందుకు చార్జింగ్ పెడుతుండగా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయా దని చికిత్స కొరకు తాము దగ్గర్లో ఉన్న ధర్మారంకు తీసుకెళ్లామని అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. కానీ వైద్యుల పరీక్షల అనంతరం తన భర్త అప్పటికి మృతి చెందడం జరిగిందని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కేటీఆర్ సేన మండల అధ్యక్షుడిగా మద్దెల శ్రీనివాస్

**సూర్య, ఓదెల**



కేటీఆర్ సేన ఓదెల మండలం అధ్యక్షులుగా మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన మద్దెల శ్రీనివాస్ నియామకం చేసిన కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు ఓదెల మండలం అధ్యక్షులుగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అట్లే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంత రం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన తీరును ప్రజల్లో ఎండగడుతామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవ ంతం చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీఆర్ సేన పనిచేస్తుందని ఆయన తెలిపారు.

## స్ఫూర్తి అవార్డుకు ఎంపికైన సీనియర్ జర్నలిస్ట్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ (ఆంధ్రప్రభ) స్ఫూర్తి అవార్డుకు ఎంపికైనట్లు వసుంధర విజ్ఞాన వికాస మండ లి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మ రెడ్డి తెలియజే శారు. జబ్బార్ ఖాన్ పత్రికా రంగంలో గత 32 సంవత్సరాలుగా కొనసాగుతూ ప్రజా ఉపయోగకరమైన వార్తలు రాసి ఎందరికో ఆదర్శప్రాయుడై వారికి స్ఫూర్తి గా నిలిచారు. అలాగే హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా సభ్యులకు స్ఫూర్తి నింపుతూ ఎందరికో సభ్యుల ద్వారా నిరుపేదలకు మరియు ప్రమాదాలకు గురైన వారికి ఆర్థిక సహాయం అందించడంలో కీలక పాత్ర వహించారు. ముఖ్యంగా గ్రామాల్లో తన వంతుగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. గడిచిన మూడు దశాబ్దాలుగా పాత్రికేయునిగా సామాజిక సేవా రంగాలకు అందిస్తున్న సేవలకు గాను ఆయనను గుర్తించి స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లు మధు ధర్మ రెడ్డి పేర్కొన్నారు. కాగా ఈ అవార్డు ఈ నెల 10న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ప్రముఖులైన విశ్రాంత ఐఏఎస్ రమణాచారి బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ గంట చక్రపాణి, మామిడి హరికృష్ణ, ఏనుగు నరసింహారెడ్డి, జివి శ్యాం ప్రసాద్ లాల్ తో పాటు మరికొందరి సమక్షంలో ఈ స్ఫూర్తి అవార్డును అందుకోనున్నారు.

## పార్క్ లో పాముల సైయ్యాట

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీకాలనీ లోని సింగరేణి పార్క్ లో ఆదివారం రెండు పాములు సైయ్యట ఆడాయి. జెర్రిగొడ్డు, నాగుపాముల సైయ్యట ను పార్క్ లోకి వచ్చిన వారు దూరం నుంచి వీక్షించారు. సెల్ ఫోన్ లలో ఈ సంఘటన బంధించారు. పార్క్ లో పాములను చూసి భయాందోళనలకు గురయ్యారు.

## వివేక్ ,అడ్లూరి నియామకంపై హర్షం వ్యక్తం చేసిన గుండేటి

**సూర్య, ఓదెల**

పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ,ధర్మపురి శాసనసభ్యు లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియమించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసిన పెద్ద పల్లి మార్కె ట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు మంత్రి పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ , హరీష్ , శ్రీధర్ , సురేష్ , లక్ష్మయ్య , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ మహిళ కానిస్టేబుల్ కు సన్మానం

**సూర్య, ఓదెల,**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో మహిళ కానిస్టేబుల్ గా పనిచేసి విద్యాశాఖ లో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన సూత్రపు లావణ్యను సన్మానించారు. ఆదివారం పోత్క పల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసు నుండి టీచరుగా ఎంపికైన లావణ్యను ఘనంగా సన్మానించి సత్కరించారు. సంద ర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం లో పని చేస్తూ టీచర్ గా ఈ ఉద్యోగం సాధించడం ఎంతో గొప్పతనమని, మహిళా పోలీస్ కానిస్టేబుల్ గా స్థానిక స్టేషన్లో విధులు నిర్వహించిన లావణ్య ఎంతో నమ్మకం, మంచిపేరు ప్రతిష్టలు సంపాదిస్తూ అందరి మన్ననలు పొందడం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు లావణ్య మిత్ర బృందం పాల్గొన్నారు.

## 25 ఏళ్లకు కలుసుకున్నారు... సంతోషాన్ని పంచుకున్నారు

**-ఆ 'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



25 ఏళ్లకు కలుసుకున్నారు... తమ సంతోషాన్ని పంచుకున్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యా భారతి పాఠశాల కరస్పాండెంట్ కేశెట్టి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ తో పాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. చిన్ననాటి గుర్తులను గుర్తు చేసుకొని సంబరాలు చేసుకున్నారు. వివిధ గ్రామాలు పట్టణాల నుంచి వచ్చేసిన వీరందరూ తమ అనుభూతులను పంచుకు న్నారు. తమ కుటుంబం గురించి ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో కొట్టె రాజేందర్, పూరెల్ల రాజేందర్, మంద ప్రభాకర్, కన్నూరి సంపత్, బొబ్బిలి మోహన్, కాట స్వప్న, పాత మాధవి, బొడిగ రజిత, చిట్టెంపల్లి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా ఇంటర్మీడియట్ ఎంపీసీ లో నిండిన సీట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా పాఠశాలలో ఇంటర్మీడియట్ కు సంబంధించి ఈ సంవత్సరం ప్రభుత్వం విద్యార్థినిలకు ఎంపీసీ, కంప్యూటర్ సైన్స్ కోర్సులను కేటాయించింది. కాగా 40 ఎంపీసీ సీట్ల గాను 45 మంది అడ్మిషన్లు తీసుకున్నారు. ఇక 40 కంప్యూటర్ సైన్స్ సీట్లకు 15 మంది అడ్మిషన్లు తీసుకోగా, మరో అయిదుగురు అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకున్నట్లు కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మంజుల తెలిపారు.

# పగిలిన పైపులు అతికించండి బాబో...

## - ఈ నీటి విలువ ఏ అధికారికి చెల్లదు

**సూర్య చిగురు మామిడి**

మండలంలోని సుందరగిరి గ్రామంలో మిషన్ భగీరథ నీటి విలువ అధికారులకు పట్టింపు లేదని, వర్షాకాలము మొదలు అయ్యే రోజులలో గ్రామ గ్రామాన నీటికి అష్ట కష్టాలు పడుతున్న సంగతులు గ్రామ ప్రజలకు తెలిసింది, ఇలాంటి కష్ట కాలంలో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు ఈ సంగతి ఇలా ఉంటే. సుందరగిరి గ్రామం నుండి నవ పేట సబ్ స్టేషన్‌కు హై వోల్టేజ్ కరెంటు తీస్తున్న సందర్భంగా గ్రామంలోను నవాపెట్టకు వెళ్లే రహదారి పక్క నుండి ట్రాక్టర్‌తో గుంతలు తీస్తూ కరెంటు స్తంభాలు పాతుతున్న క్రమంలో



గ్రామానికి సంబంధించిన మిషన్ భగీరథ పైప్ లైన్ మీద గుంతలు వేస్తూ స్తంభాలు పాతుతున్న సందర్భంగా గ్రామానికి వస్తున్న నీటి సరఫరా పైపులైను దెబ్బతిని నీరు వృధా పోతున్న గత ఐదు రోజుల నుండి ప్రజలకు నీరు అందలేని పరిస్థితి ఏర్పడింది.

**- మిషన్ భగీరథ ఏఈ వివరణ కోరగా...**

మిషన్ భగీరథ నీటి పైపుల మీద కరెంటు స్తంభాలు పాతిన కరెంటు ఏఈ పైపులు పగిలిన చోట బాగు చేయించాలని, లేదా గ్రామపంచాయతీ కార్యదర్శి కి సంబంధం అన్నారు. గ్రామ కార్యదర్శి(ఇంచార్జ్) అతని పెళ్లికి సెలవులో ఉన్నాడని అధికారులు వివరించారు. గ్రామంలో గత ఐదు రోజుల నుండి నీరు రావడం లేదని అధికారులు స్పందించి పైపులైను మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఇ)లో కృత్రిమ మేధస్సుపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**

నేటి విద్యా విధానంలో కృత్రిమ మేధస్సుకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృత్రిమ మేధస్సు పట్ల విస్తృతమైన అవగాహన కలిగి ఉండాలని విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. సిబిఎస్ఇ నిపుణులైన బి.రవి కిరణ్, చారు దింగ్రతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన తరగతి గదిలో కృత్రిమ మేధస్సు వాడకంపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృత్రిమ మేధస్సు పట్ల విస్తృతమైన అవగాహన కలిగి



ఉండాలని, వాటిలోని విషయాలను సమగ్రంగా విశ్లేషించినట్లయితే నేటి పోటీ ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉండడమే కాకుండా పై చేయి సాధించిన వారవుతారని అభిప్రాయపడ్డారు. నేడు అగ్ర దేశాలైన స్వీడన్, స్విజర్లాండ్, అమెరికా, బ్రిటన్‌లో కృతిమ మేధస్సు పట్ల విశ్లేషణ జరుగుతున్నదని, దానిని వాడడం జరుగుతుందని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో కృత్రిమ మేధస్సు అమలుపరచడం పట్ల ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అవగాహన సదస్సులో భాగంగా ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి పలు చిత్రమాలికలు ఆకర్షణీయంగా నిలిచాయి. పలువురు ఉపాధ్యాయులు మరి ఆలోచనల ద్వారా సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సందల్ షరీఫ్...

## - భక్తులతో కిటకిటలాడిన బిజిగిరి షరీఫ్ దర్గా

**సూర్య, జమ్మికుంట రూరల్**

మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచిన బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజా షావలి రహమతుల్లా అలై దర్గాలోని సమాధులకు వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకోని ఆదివారం తెల్లవారు జామున మూడు గంటలకు సంధల్ షరీఫ్ (గ్రంధ లేపణం) ఉత్సవం భక్తి పారవశ్యంతో ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు ఆనందోత్సాహాలతో ఉత్సవంలో పాల్గొని సంధల్ షరీఫ్ (గ్రంధ లేపణం) మొల్లాపల్లి, పెద్ద బిజిగిర్ షరీఫ్ నుండి మేళా తాళాల మధ్య దర్గాకు తీసుకొని వచ్చారు. సంధల్ ను దర్గాలోని సమాధులకు అలరింపచేశారు. ముస్లిం మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



దర్గా ముజావర్లు హైదరాబాద్ నుండి తెచ్చిన ప్రత్యేక చాదార్లు దర్గాలోని సమాధులకు సమర్పించారు. భక్తులు క్యూలో నిలబడి దర్గాలోని సమాధులకు దర్శనం చేసుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కొత్తగూడెం వాస్తవ్యుడు కీర్తి శేషులు గాజి గోవర్ధన్ మిత్రబృందం మూడువేల మంది భక్తులకు అన్నదానం చేశారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి వి. మాధవి, జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. రామ కృష్ణ గౌడ్, జమ్మికుంట సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సందల్ షరీఫ్ కార్యక్రమం విజయవంతం కావడంతో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ కార్యవర్గ సభ్యులు ప్రజలకు పోలీస్ సిబ్బందికి, వైద్య ఆరోగ్య సిబ్బందికి, విద్యుత్ అధికారులకు, వక్ఫ్ బోర్డ్ అధికారులకు, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



# తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్-జ్యోతి నగర్‌లో గల ఎస్.ఆర్.ప్రైమ్ పాఠశాలలో తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను నిర్వహించారు. ఇందులో విద్యార్థులు సుమారు 50 మంది బాల, బాలికలు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచి బెల్ట్‌లను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరై బెల్ట్ పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్ జోనల్ ప్రిన్సిపాల్ శశిధర్, ఎస్.ఆర్. ప్రైమ్ పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాజురెడ్డి, ఇంచార్జ్ కె.వరుణ్, స్రుజన్ మాట్లాడుతూ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేటి సమాజంలో ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది ముఖ్యంగా బాలికలకు,మహిళలకు ఇది తప్పనిసరిగా అవసరమైనటువంటి యుద్ధ విద్య. తైక్వాండో రిజర్వేషన్ కలిగిన గేమ్ ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు సహాయకరంగా ఉంటూ ఈ ఆటను నేర్పించాలని




తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లా తైక్వాండో అసో సియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్.సంతోష్, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్.సతీష్ కుమార్ అలాగే కోచ్‌లు మణి, రమేష్, కరుణాకర్, శ్రీనిధి, తల్లిదండ్రులు పాల్గొన్నారని సూర్య తైక్వాండో కోచ్ పెండ్లి రాజేందర్ తెలియచేశారు.

# కపిల్ విద్యా వారధి అర్హత పరీక్షకు హాజరైన 226 మంది విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



పదవ తరగతిలో 470 సాధించిన విద్యార్థులు, నిరుపేద, తల్లిదండ్రులు లేని విద్యార్థులపై చదువుల నిమిత్తం సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్, కపిల్ విద్య వారధి ద్వారా ఆర్థిక చేయూత నివ్వాలనే సంకల్పంతో అర్హత కలిగిన విద్యార్థుల కోసం ఆదివారం రోజున కరీంనగర్లో నిర్వహించిన అర్హత పరీక్షకు 226 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యంగా అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

## - కేసు నమోదు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రేణిగుంట వాగు నుండి అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా పర్లపల్లి గ్రామానికి తీసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్‌ను నల్ల గొండ గ్రామ శివారులో పట్టుకోవడం జరిగిందనీ ఎల్ఎండి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. నేదునూరు గ్రామానికి చెందిన మంద శేఖర్, రేణిగుంట గ్రామానికి చెంది బోయిని చంద్రయ్యలు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్‌కి తీసుకురావడం జరిగింది. ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదవారి ఇంటి కల సాకారం

**సూర్య, వీణవంక**



ప్రజా ప్రభుత్వంలో పేద వారి సొంత ఇంటి కల సాకారం చేస్తూ ఆదివారం వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఏలుబాక సది, ఒడ్డేపల్లి కొమురయ్య, అడిగొప్పుల సంపత్, ఇల్లందకుంట దేవస్థాన ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజ్, ఉప అధ్యక్షులు బండి మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతుల తిరుపతి, అనిల్ రెడ్డి, ఉయ్యాల రాజు, మహేష్, పరశురామ్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# స్వరాష్ట్రంలో ధర్మపురికి కీలక పదవులు

## - నాడు కేసీఆర్ హయాంలో కొప్పుల - నేడు రేవంత్ హయాంలో అడ్లూరి

## - నియోజకవర్గాన్ని అంటిపెట్టుకున్న మంత్రి పదవులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గానికి ఆయా ప్రభుత్వాలు కీలక పదవులు కేటాయించి ధర్మపురి "నరసన్న" పట్ల తమ విధేయతను చాటుకున్నాయి. 2009 నియోజకవర్గ పునర్విభజనలో ధర్మపురి, గొల్లపల్లి, పెగడపల్లి, వెల్గటూరు, ఎండపల్లి, పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలాలతో నియోజకవర్గంగా ఏర్పాటు చేసి ఈ స్థానాన్ని ఎస్సీ రిజర్వు చేశారు. మొట్టమొదటి ఎమ్మెల్యేగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపొందారు. వరుసగా 2011 ఉప ఎన్నికలు, 2014, 2018 లో వరుస విజయాలు సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014 లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయనకు కేసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వ విప్ గా నియమించింది. 2018 లో మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందిన కొప్పుల ఈశ్వర్ కు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించింది. 2023 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ధర్మపురి ఎమ్మెల్యేగా గెలుపొందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మొదట ప్రభుత్వ విప్ గా, మంత్రివర్గ విస్తరణలో బాగంగా మంత్రి పదవి కేటాయించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు సార్లు టి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలించగా వారి హయాంలో ప్రభుత్వ విప్, మంత్రి పదవి కేటాయించగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే ఆనవాయితీ కొనసాగిస్తూ కొప్పుల పై భారీ మెజారిటీ తో గెలుపొందిన అడ్లూరికి మొదట ప్రభుత్వ విప్, ప్రస్తుతం మంత్రి పదవి కేటాయించడం పట్ల ఆ నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# కోడెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - గోశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య, వేములవాడ**

తిప్పాపూర్ లోని కోడెల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం తిప్పాపూర్ లోని గోశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ గోశాలలో ఉన్న ఆరోగ్యవంతమైన కోడెలు స్థానిక రైతులకు ఉచితంగా సోమవారం నాడు పంపిణీ చేస్తున్నామని, కోడెల పంపిణీకి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కోడెల పంపిణి



చేసే రైతులకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరించాలని, రైతుల దగ్గరి నుంచి డిక్లరేషన్ తీసుకున్న తర్వాత మాత్రమే వాటిని పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గోశాలలో అనారోగ్యంగా ఉన్న కోడెల ఆరోగ్య స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న కోడెల కు పశువైద్య అధికారులు చికిత్స అందిస్తున్నట్లు కలెక్టర్ తెలుసుకున్నారు. గోశాల పరిసరాలను శుభ్రం చేసి, గడ్డిని తొలగించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ అన్వేష్,పశు వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరికి మంత్రి పదవి...

## - ధర్మపురిలో కాంగ్రెస్ శ్రేణులలో సంబరాలు

**సూర్య ధర్మపురి**

ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మంత్రి పదవి వరించడంతో కాంగ్రెస్ నాయకులలో ఆనందం నెలకొంది. ధర్మపురి నియోజకవర్గము నుండి మొట్టమొదటి సారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆదివారం రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకోవడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి సన్నిధిలో వారి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని నంది కూడలిలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా అడ్లూరి మంత్రి పదవికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, మంత్రి శ్రీధర్ బాబు, వివేక్ లకు మండల పార్టీ అధ్యక్షులు దినేష్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, రఫీయొద్దీన్, స్థంబంకాడి గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- మంత్రి అడ్లూరిని కలిసిన ధర్మపురి మండల అధ్యక్షులు దినేష్**

రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల



దినేష్ మర్యాదపూర్వకంగా కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరి వెంట లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు గుడ్ల రవీందర్, నాయకులు ఉన్నారు.

# మృగశిర కార్తె... చేపలకు గిరాకి మస్తు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తొలకరి చినుకులను మోసుకొచ్చే మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం పెద్దపల్లి పట్టణంలో చేపలు కొనుగోలు చేసేందుకు విక్రయ కేంద్రాల వద్ద ప్రజలు క్యూ కట్టారు. ఈ కార్తె రోజున చాపలు తింటే మంచిదని ప్రజలు విశ్వసిస్తుంటారు. మృగశిర నక్షత్రంలోకి సూర్యుడు ప్రవేశించడంతో నైరుతి రుతుపవనాలు వస్తాయి. దీంతో వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. ఫలితంగా పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున మృగశిర కార్తె రోజున చాపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చునని నమ్ముతుంటారు. దీంతో మార్కెట్ లో చేపలకు గిరాకి మస్తు పెరిగింది. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు ధరలను అమాంతం పెంచేశారు.



# యథేచ్ఛగా అక్రమ మట్టి దందా ... తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత

**సూర్య ,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో మట్టి దందా జోరుగా కొనసాగుతుంది. ప్రభుత్వం సంబంధిత శాఖల నుండి,రెవెన్యూ మైనింగ్ అధి కారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పోతుగల్ ఇటుక బట్టిలకు ఇష్ట రాజ్యాంగ మట్టిని టిప్పర్లతో తరలిస్తున్నారు. అధిక లోడ్ టిప్పర్లతో మట్టి తరలించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తరలింపు,అధికారుల సహకారంతోనే సదరు వ్యక్తి యథేచ్ఛగా మట్టి తరలిస్తున్నాడని ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ మట్టి రవాణాపై ఎవరూ దృష్టి సారించకపోవడంతో వారికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని అన్నారు. జేసీబీ,హిటాచి సహాయంలో మట్టిని అక్రమంగా తవ్వుతూ టిప్పర్లు ద్వారా రవాణా చేస్తూ లక్షల సొమ్ము పోగు చేసుకుంటు న్నారు. దీంతో ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. అనుమతులు లేకుండానే అక్రమ తవ్వకాలతో రూ. లక్షల ఖనిజ సంపద తరలిపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనహర్హం. అక్రమ మట్టి తరలింపును అడ్డుకొని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# అంబేద్కర్ ఆశయాలు శిరోధార్యం...

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

**సూర్య పాలకుర్తి.**



భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలు మనందరికీ శిరోధార్యం అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు. ఆదివారం ఆయన తన సతీమణి మనాలి తో కలిసి మండలం లోని ఈసాల తక్కాళ్ళపల్లిలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. విగ్రహావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా మనకు చూపించిన మార్గాన్ని మనం పాటించాలని అన్నారు. ఆయన అందరివాడని రాజ్యాంగ నిర్మాణం ద్వారా ఆయన అందరి మేలుకొరకు శ్రమించిన మహనీయుడైన అన్నారు. అంబేద్కర్ విగ్రహాలు వాడ వాడలో పల్లె పల్లెల్లో ఏర్పాటు చేయాలని ఆయన దిశ దశ ఎప్పటికీ పాటించాలని సూచించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కు గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ అభిమానులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముక్కెర శ్రీనివాస్, పరిష వేణి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# కరీంనగర్‌లో స్పాట్ అడ్మిషన్ ఫెయిర్

## ప్రారంభించిన ప్రసన్న హరికృష్ణ

**సూర్య కరీంనగర్**



తెలంగాణ విద్యా సమితి , టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో అస్త్ర కన్వెన్షన్ సెంటర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ కి కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ ప్రసన్న హరిక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఎడ్యుకేషన్ ఫెయిర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వివిధ రాష్ట్రాలు, మన రాష్ట్రం నుంచి విచ్చేసిన యూనివర్సిటీ / కాలేజీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వివిధ కోర్సులలో అడ్మిషన్ తీసుకుంటున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్లో మొదటిసారి స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ విద్యా సమితి నిర్వాహకులను అభినందించడం జరిగింది, ఈ అవకాశాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ 2025-26 లో 30 పైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే దేశంలోని ప్రముఖ కాలేజీలు, యూనివర్సిటీలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలోతెలంగాణా విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెండెం తారక్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ఆరెల్ల, వారి టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ లో చిచ్చు రేపిన సెల్ ఫోన్ రికార్డు

**- 16 మంది పై కేసు నమోదు- - 'బర్ల' కు షోకాజ్ నోటి జారీ చేసిన 'రొడ్డ'**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి కాంగ్రెస్ పార్టీలో ఒక సెల్ ఫోన్ రికార్డ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. మంథని డివిజన్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, లద్నాపూర్ గ్రామ నివాసి బర్ల శ్రీనివాస్ తన బంధువులకు చెందిన ఇంటి విషయంలో ఇతరులు జోక్యం చేసుకుంటు న్నారనే విషయం పై ఒక మహిళ తో సెల్ ఫోన్ మాట్లాడాడు. తన ఇంటి విషయంలో జోక్యం చేసుకోవద్దని ఘాటు గా హెచ్చరించాడు. ఈ రికార్డ్ కాస్త బయటకు వచ్చి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ ఇంటి విషయం లో ఎవరు తలదూర్చిన వారి సంగతి చూస్తా అనే వాక్యాలు ఒక సీనియర్ నాయకుడు మనసు నొప్పించాయి. దీంతో ఈయన అనుచరులు అని చెప్పుకునే నాయకులు ఏకంగా ఈ నెల 2వ తేదీన రాత్రి బర్ల శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి ఎర్ర కార్ తో గేట్ గుద్ది, నిన్ను నీ కుటుంబాన్ని చంపుతామని బూతులు తిడుతూ దాడికి ప్రయత్నించారు. దీంతో బర్ల వెంకట లక్ష్మీ ఫిర్యాదు మేరకు గొర్రె నరేష్, గిరవేణ రాకేష్, చిందం మహేష్, కాల్వ శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, తోట్ల ప్రసాద్, ఈరవేణ అజయ్, పుల్లెల కొమురయ్య, గాజుల వెంకటేష్, గాజుల అభిరామ్, పులి వెంకట సాయి, పులి వినయ్, తోగరు చంద్రయ్య, బండారి శివ తో పాటు పలువురు పై ఎస్.ఐ పెట్టం చంద్ర కుమార్ కేసు నమోదు చేశారు. ఇక నన్ను ఫోన్ లో దూషించారని గాజుల రజిత ఫిర్యాదు మేరకు బర్ల శ్రీనివాస్, బర్ల శ్రీకాంత్ ల పైన కేసు నమోదు అయ్యింది. వ్యక్తిగత వివాదం కాస్త పెద్ద సార్, చిన్న సారు దగ్గరకు చేరింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బిజీ గా ఉండడం, శ్రీను బాబు విదేశాల్లో ఉండడంతో సమస్య పరిష్కారం జాప్యం జరిగింది. తన పరువుకు భంగం వాటిల్లిందని ఎలాగైనా బర్ల శీను పై కక్ష తీర్చుకునేందుకు, యాక్షన్ తీసుకోవాలని కనీసం షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సదరు నాయకుడు కోరగా నోటీసులు జారీ అయినట్లు తెలిసింది.

**'బర్ల'కు షోకాజ్ నోటీసులు ఇచ్చిన 'రొడ్డ' :-**

మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ మాజీ



అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయకూడదని తెలియ చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపు శనివారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఒక మహిళ ను, ఇతర వ్యక్తి నీ లక్ష్యం గా చేసుకొని అసభ్యమైన పదజాలాన్ని ఉపయోగించారని నోటీసులో పేర్కొన్నారు. 3 రోజుల్లో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని లేని పక్షం లో పార్టీ తీసుకొనే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సూచించారు. గత పదేళ్లుగా ప్రభుత్వం లేని సమయంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచి ఎన్నో పోరాటాలు చేసిన బర్ల శ్రీనివాస్ కే ఇలా జరిగితే, చిన్న కార్యకర్తల పరిస్థితి ఏమిటని పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు.

# ఎస్టేట్ విభాగంలో మైనింగ్ అధికారులు ఎందుకు

**-సీనియర్ అధికారికే బాధ్యతలు అప్పగించండి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలు కీలక విభాగమైన ఎస్టేట్ డిపార్ట్ మెంట్ లో మైనింగ్ అధికారులు ఎందుకని పలువురు అధికారులు సీ.అండ్.ఎండీ బలరాం నాయక్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసి ంది. సింగరేణిలో నూతన ప్రాజెక్టులకు భూసే కరణతో పాటు అటవీశాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖను సమన్వయ పరుస్తూ భూసేకరణ చేయడంలో ఎస్టేట్ విభాగం అధికారులు కీలకపాత్ర పోషిస్తున్నారు. కొత్తగూడెం లోని హెడ్ ఆఫీస్ లో ఈ విభాగం ఉండగా,దీనికి మైనింగ్ జీఎం ను నియమించి, అన్ని ఏరియా లలో ఎస్టేట్ ఆఫీసర్లను నియమిస్తారు. ముఖ్యం గా న్యాయ శాస్త్ర పరిజ్ఞానం ఉన్న 'లా' చదివిన అధికారులను ఎస్టేట్ అధికారులుగా నియమి స్తారు. జీఎం తర్వాత ఎస్టేట్ విభాగంలో ఏజీఎం, డీజీఎం, మేనేజర్, డిప్యూటీ మేనేజర్, ఎస్టేట్ ఆఫీసర్, డిప్యూటీ ఎస్టేట్ ఆఫీసర్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ లు పని చేస్తారు. సుమారు 30 మంది ఎస్టేట్ ఆఫీసర్లు పనిచేస్తున్నారు. కాగా ఎస్టేట్ విభాగంలోకి మైనింగ్ అధికారి బదిలీపై రావడం కొన్ని రోజులు పని చేసి తిరిగి తన సొంత శాఖకు వెళ్లిపోయారని ఆరోపణలు ఉన్నాయి. 2014 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు 11 మంది మైనింగ్ జీఎంలు బదిలీ అయ్యారు. మైనింగ్ జీఎం ల నియామకం తో పాటు వారి అసలు శాఖపై మమకారం ఉండటంతో ఏదో తాత్కాలి కంగా సమయపాలన చేసి తిరిగి సొంత శాఖకు వెళ్ళిపోతున్నారని కొందరు ఎస్టేట్ అధికారులు సీ.అండ్.ఎం.డీ కి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. తమ శాఖకు చెందిన సీనియర్ అధికారికి హెచ్.ఓ.డి బాధ్యతలు అప్పగించాలని వినతి పత్రం ఇవ్వగా, సి.అండ్.ఎండీ బలరాం నాయక్ దీనిపై సమగ్ర రిపోర్టు ఇవ్వాలని డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లను ఆదేశించినట్లు తెలిసింది. దీనిపై యాజమాన్యం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూద్దాం.

## అడ్రియాల గని పై అధ్యయనానికి త్వరలో ఆస్ట్రేలియా కమిటీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోనే అతిపెద్ద గని గా పేరొందిన అడ్రియాల గనిలో వివిధ అంశాలపై అధ్యయ నానికి త్వరలో ఆస్ట్రేలియా కమిటీ రానుంది. రూ.1250 కోట్ల తో ఈ గనిని 2014-15 లో ప్రారంభిం చారు.300 - 800 మీటర్ల లోతులో నుంచి పంచ్ ఎంట్రీ విధానంలో హై కెపాసిటీ కలిగిన లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తారు. ప్రతినిత్యం యుద్ధ భూమిలో పోరాటం లాగానే... ఈ గనిలో ప్రతినిత్యం ఒక ఛాలెంజ్ లాగా ఉద్యోగులు ఉత్పత్తి చేస్తారు. ఈ క్రమంలో గని లోపల కొన్ని ఇబ్బందులు రావడంతో పాటు, ఒక షాఫ్ట్ నిర్మించాలని ఉద్దేశంతో యజమాన్యం ఉంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా నుంచి మైనింగ్ ఇంజనీర్లు, మనదేశంలోని రాంచీలో ఉండే సీఎంపీడీఐ సైంటిస్టులు అడ్రియాల గనిలో పర్యటించి ఒక రిపోర్ట్ తయారు చేయను న్నారు. సీ.అండ్.ఎండీ నునావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, డి. సత్యనారాయణ రావు లు ప్రత్యేక చొరవతో గని అభివృద్ధి ముందుకు సాగుతుందని జీఎం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. ఆస్ట్రేలియా సైంటిస్టుల బృందం త్వరలో గనిలోకి దిగి, అక్కడి పరిస్థితులపై సమగ్ర రిపోర్టు ఇస్తారని జీఎం తెలిపారు.

## ఓసీపీ-1 హెచ్.డి ఓబి కంపెనీ మూసివేత

**-16 నుంచి మూసివేస్తూ బోర్డు ఏర్పాటు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 లో పనిచేస్తున్న ప్రైవేట్ ఓబి కంపెనీ హెచ్.డి కంపెనీని మూసివేస్తున్నట్లు యాజమాన్యం బోర్డు వేసింది. ఓసీపీ-1లో 2 అక్టోబర్ 2022 రోజున హెచ్.డి కంపెనీ ఓబీ తీయడానికి ఇక్కడికి రావడం జరిగింది. 371 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని టార్గెట్ గా సింగరేణి యాజమాన్యం ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో ఓబి తీయడం దాదాపుగా పూర్తి కావడంతో ఈ నెల 16వ తేదీ నుంచి హెచ్.డి కంపెనీని మూసివేస్తున్నట్లు కాంట్రాక్ట్ ఇంచార్జ్ లు హీరణ్, భరత్ లు తెలిపారు. దీంతో ఈ కంపెనీలో పనిచేస్తున్న సుమారు 400 మంది ఉద్యోగాలు నిలిచిపోనున్నాయి.

**1105 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తీయడానికి ప్రణాళికలు :-**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్టులో భారీగా ఓబి తీయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. 1105 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తీయాలని ప్రతిపాదనలు తయారు చేశామని ఇంచార్జ్ జీఎం,అడ్రియాల జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ తెలిపారు. దీని కొరకు టెండర్లు పిలవాలని యజమాన్యం కు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. మూసివేసిన 10వ గని ఏరియా నుంచి ఈ ఓబిని తీస్తారు. ఈ ఓబీ ని తీయడం వల్ల నాలుగు సంవత్సరాలలో 97 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని వారు తెలిపారు. త్వరలో టెండర్లు పిలవడం జరుగుతుందని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో గల వివేకవర్ధిని హై స్కూల్ లో 2003- 2004 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళ నం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ముందుగా కరోనా విపత్కర కాలంలో తమ తోటి విద్యార్థి జవ్వాజి నరసయ్య కరోనాతో చనిపోగా, అతనిని గుర్తు చేసుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కరోనా మహమ్మారి భౌతికంగా నరసయ్యను మనకు దూరం చేసిన, అతను ఎల్లప్పుడూ మనతోనే ఉంటాడని అన్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి, మెమొంటో అందజేశారు.విద్యార్థులందరూ వాళ్లు చదువుకున్న చిన్న నాటి జ్ఞాపకాలను అందరితో పంచుకొని, ఆహ్లాదంగా,ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కూడా ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.వారు మాట్లాడుతూ వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థుల పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ,ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాల వలన మానసిక ఆనందం కలగడమే కాకుండా గట్టి స్నేహబంధాలు ఏర్పడతాయనీ,తద్వారా సేవా కార్యక్రమాలు చేయవచ్చ న్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కైరం సత్యం గౌడ్, ఉపాధ్యాయులు భూమేశ్వర్,రాజేశం,వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సామ్రాజ్యవాద దినోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం లో సంఘమిత్ర యూత్,శివాజీ రైతు యువజన సంఘం ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య వాద దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి,కాషాయ జెండాను ఎగరవేశారు. అనంతరం వక్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేల్పుల గంగా రాజమును సంఘ సభ్యులు యూత్ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమ ంలో సంఘ నాయకులు కురుమ సుదర్శన్,నారాయణ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, పటేల్ శివారెడ్డి,పాలడుగు అనిల్,మోహన్ రెడ్డి,కిషోర్, జలపతి రెడ్డి,తోపారపు రవి,జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

**సూర్య ఎండపల్లి**



తెలంగాణ రాష్ట్ర మంత్రి గా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి వెల్గటూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మద్దుల గోపాల్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ గోళ్ళ తిరుపతి, గే శ్రీనివాస్, గ్గాజు విజయ్, కందికట్ల రాజేష్, , ఎంపిటిసి తిరుపతి,మిశెట్టి రమేష్, రెడ్డి,మురళి మండల నాయకులు పాల్గొన్నారు.

## సిరి పిల్లల ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి మండలం బండలిం గాపూర్ గ్రామంలో ఆదివారం రోజున సిరి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య పిల్లలకు 117 మంది వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజే శారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలుక చైతన్య మాట్లాడుతూ నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని సూచించారు. ప్రతిఒక్కరూ ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాల న్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను బండలిం గాపూర్ గ్రామ స్థులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో గండి హనుమాన్ చైర్మన్ ఇనుగు రామాంజనేయం, మాజీ సర్పంచ్ జంగా గంగస్వామి, మాజీ ఉప సర్పంచ్ జంగిటి రాజేందర్, విడిసి చైర్మన్ చెప్పాల రాజం, వెల్లుల్ల మాజీ సర్పంచ్ గూడూరు తిరుపతి, అంగరి గంగాధర్, క్యాషియర్ బాస నరేందర్, నాయకులు పడకండి జనార్ధన్, అల్లే అంగరి శంకర్, సత్యనారాయణ, పడాల కిషన్, సోనాయిలా శేఖర్, జంగిటి రమేష్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో
# అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన
### - బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులను ఎంఈఓ సిరిమల్ల మహేష్ కోరారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తే రాజారాం కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈనెల 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని



ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని మండల విద్యాధికారి మహేష్ కోరారు. గ్రామాల్లోని కూడలిలో సమావేశాలు నిర్వహిస్తూ డోర్ టు డోర్ సందర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని డిజిటల్ బోధన వివిధ రకాల కృత్యాధార బోధనల ద్వారా బోధన జరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక వసతులను ఏర్పరచిందని మధ్యాహ్న భోజనం ఉచిత యూనిఫాం ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్కులు తోపాటు అనేక రకాల సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని గత సంవత్సరం 10వ తరగతి వార్షిక ఫలితాలలో కూడా ప్రభుత్వ పాఠశాలలు అద్భుతమైన ఫలితాలు సాధించాయని పేర్కొన్నారు. మండలంలో అన్ని పాఠశాలల్లో కూడా ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచాలని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జవాన్‌కు గ్రామస్థుల ఘన స్వాగతం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల ఆపరేషన్ సింధూర్‌లో పాలుపంచుకుని ఆదివారం క్షేమంగా హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చేరుకున్న భారత జవాన్ రావుల తిరుపతికి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జవాన్ తిరుపతి ని సత్కరించారు. అనంతరం ఆపరేషన్ సింధూర్ లో ఆయన పాల్గొన్న తీరును, యుద్ధ సమయంలో భారత జవాన్ల విన్యాసాల గురించి ఆయనను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ సింధూర్ లో కనుకులగిద్ద గ్రామానికి చెందిన తిరుపతి పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దేవోజు నరేందర్, మొలుగు సాంబరాజు, కే. రాజు, ములుగు సురేందర్, ఎం. చింటూ, ఎం. నితీష్, ఎం. చందు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా మానసిక శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

**సూర్య, గంగాధర**



ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ క్రీడల ద్వారా మానసిక శరీరక దారుఢ్యం పెంపొందుతుం దని ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. గంగాధర మండలంలో తుడి లచ్చన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలకు హాజరై మాట్లాడారు. వైల్డ్ ఫైర్స్ పి స్ వారియార్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లను పరిచయం చేసుకున్నారు.గెలుపొందిన జట్టులో బెస్ట్ ప్లేయర్ అవార్డు ప్రదానం చేశారు.గంగాధర వాస్తవ్యుడు దుబ్బాక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంగాధర అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఠాగూర్, కోచ్ గంట విజయ్,కల్ల శ్రీనివాస్, పిట్టలా ప్రశాంత్, గుంటి విక్రమ్, శ్రీకాంత్, రాకేష్, ప్రదీప్, లడ్డు, వర్షిత్, నిర్వాన్, రాకేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన..

**సూర్య, రామడుగు**

రామడుగు మండలం వెదిర గ్రామంలోని అల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పది రోజులు జరిగే 9వ తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి కరీంనగర్ కంబైండ్ ట్రైనింగ్ క్యాంప్ వారికి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం రామడుగు వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు పొదుపులపై అవగాహన, కేంద్ర ప్రభుత్వ పథకాల ఇన్సూరెన్స్‌లపై, బ్యాంకు లోన్స్ పై జెట్టిపల్లి అనిల్ కుమార్ సీఎఫ్ఎల్ రామడుగు కౌన్సిలర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా CO ఏ.జయంత,AOవి కృష్ణ,SM సాగర్ సింగ్,NCC శిక్షకులు, సిఎఫ్ఎల్ రామడుగు ఒరగంటి రేణుకా, ఇనగుర్తి ప్రవీణ్ కుమార్,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని' లో మంత్రి వివేక్ అనుచరుల సంబరాలు

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణలో కేబినెట్ విస్తరణలో భాగంగా రాజ్ భవన్‌లో నూతన మంత్రిగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రమాణస్వీకారం చేయడాన్ని పురస్కరించుకొని ఆయన అనుచరులు ఆదివారం పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ మాట్లాడుతూ తెలంగాణశ్రీ కోసం తెగించి కొట్లాడిన దివంగత నేత జి.వెంకటస్వామి(కాకా) కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటిసారిగా నిజమైన గౌరవం దక్కిందని అన్నారు. తెలంగాణ కోసం ఎంపీ పదవిని త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడి పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టేదాకా అలుపెరగని పోరాటం చేసిన వివేక్ వెంకటస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రి పదవి దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో మంత్రి వివేక్ అనుచరులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కామ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో నరేందర్ రెడ్డి, మహేష్, రాజేందర్, మాదాసు విజయ్, సర్దార్, కృష్ణ, కిషోర్ రౌతు శ్రీకాంత్, రాజు కుమార్, విజయ్, దినేష్, రాము, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**సూర్య, కరీంనగర్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్‌లో ఎంపిక చేసినారు.ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులు జి హరి హర కరీంనగర్, కే నరేష్ సైనిక్ స్కూల్ కరీంనగర్, పి సుకుమార్ కరీంనగర్, జి సాకేత్ కరీంనగర్ ,సిృమిత రెడ్డి కరీంనగర్, శ్రీకర్ జగిత్యాల్ పి సాకేత్ జగి త్యాల్ సిహెచ్ వరుణ్ జగిత్యాల్, వి హేమ హాసిని జగిత్యాల్,కే పవిత్ర జగిత్యాల్, బాక్సర్లు జూన్ 10, 11 తేదీల్లో నిజామాబాద్‌లో రాష్ట్రస్థాయి బాక్సింగ్ జూనియర్ ఛాంపియన్షిప్‌కు ఎంపిక అయినారు. వీరిని కరీంనగర్ డివైస్ ఓ శ్రీనివాస్ గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ కొత్తకొండ సంపత్ కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తాసిల్దారు మడిపల్లి కాళి చరణ్,సీనియర్ బాక్సింగ్ క్రీడాకారులు ఎంపీ ఓ ఎం ప్రవీణ్, జగిత్యాల్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ జి శ్రీనివాస్, కోచ్ రామకృష్ణ అభినందించడం జరిగింది ఇందులో సీనియర్ బాక్సర్లు 40 మంది బాక్సింగ్ క్రీడాకారులు పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య, మల్లాపూర్**

పేదలకు ఉచిత వైద్యం అందించా లనే ఉద్దేశ్యంతో మెట్‌పల్లి పట్టణం లోని మాతృశ్రీ మెటర్నిటి, పిల్లల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

## ఘనంగా గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాలు

**సూర్య,రాయికల్‌**



మండలంలోని భూపతిపూర్‌లో గ్రామస్తులు పోచమ్మ తల్లికి బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,ఉప సర్పంచ్ అన్నవేని వేణు,నాయకులు కట్కం సతీష్,బోగ సత్తయ్య,వెంకటాద్రి,మహేష్,సాగర్, గంగాధర్,పృథ్వీ,శివ,రాజు,మహిళలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

**సూర్య- పెద్దపల్లి రూరల్**

మండలంలోని పెద్దబొంకూరు గ్రామానికి చెందిన బొడ్డుపల్లి రజిత (30) శనివారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా ఆదివారం వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రజితకు రవికుమార్ తో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇరువురు వ్యవసాయ పనులు పని చేసుకునేవారు. ఇరువురి మధ్యలో గొడవలు జరగడంతో క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే పెద్ద పెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రజితకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి కొత్తకొండ పోషం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

## తాడిచెట్టు పైనుడి పడి గీత కార్మికునికి గాయాలు


**సూర్య, బోయినపల్లి**



బోయిన్పల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన చింతలకోటి రమేష్ అనే గీత కార్మికుడు తాడి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. రమేష్ రోజువారీగా ఆదివారం సాయంత్రం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి పడడంతో తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి మేఘ వైద్య శిబిరాన్ని ఇన్చార్జి కళ్ళెపెల్లి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కంటి శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన సుమారుగా వెయ్యి మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు అందజేశారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారిని తీసుకెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సాగర్ తెలిపారు. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి బంగారు లావణ్య రమేష్ లు నిర్వాహకులు కళ్ల పెల్లి సాగర్ ను అభినందిస్తూ వైద్యులను, ఫౌండేషన్ ఇన్చార్జులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంధ్య, గోపి, సీతవో రమేష్ బాబు, ఆసుపత్రి ఇన్చార్జి పరికిపండ్ల రామ్, నేతాజీ, బర్ల తిరుపతి, సాయవేణి, సతీష్,షర్రి పటేల్, మాతంగి సతీష్, మాతంగి రాజు, మెట్టు శ్రావణ్,మెట్టు సంతోష్,చిలుముల రాకేష్, కొండ్ర సతీష్,రాజమల్లుతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గోపాల్ రావుపేటలో బోనాల జాతర...

**సూర్య, రామడుగు**


రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన శ్రీశ్రీశ్రీ హరి మౌన స్వామి రోటి గూడెం వారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దలు పోచమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వహించుకుంటున్నారు.. గ్రామంలోని డప్పు చప్పులతో బైండ్ల వారితో పాటలు పాడుతూ గ్రామంలోని అన్ని వీధుల ద్వారా పోచమ్మ బోనాలను తీసుకువెళ్లి నల్ల పోచమ్మ ఆలయం వద్ద మహిళలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమం నేచర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో అంగరంగ వైభవంగా కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాసారపు పరుశురాం గౌడ్ బుర్ర శ్రీకాంత్ గౌడ్ అన్ని కుల సంఘాల పెద్దలు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

## - తమ పార్టీ ఉనికి కోసమే చౌకబారు ఆరోపణలు - మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పత్రికా సమావేశంలో మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ప్రజలు ప్రజా సంక్షేమ పథకాల పట్ల సంతృప్తిగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉనికిని కాపాడుకునేందుకే ప్రతి పక్ష పార్టీలు పాటు పడుతున్నాయని ధర్నాలకు దిగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో లేని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పదేళ్ల పాలనలో ఐదుగు బలహీన వర్గాల వారికి ఒక్క పక్కా ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, దత్తత గ్రామము చిన్న ముల్కనూర్ లో 247 ఇండ్లు, హుస్నాబాద్ లో 200 ఇండ్లు కలిపి నియోజక వర్గములో 450 మాత్రమే ఇచ్చారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయించారని, ప్రతి ఇంటికి 5లక్షల



రూపాయలు ఇస్తారన్నారు. మండలంలో నిరుపేదలై అర్హులైన 305 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలిచ్చారు. మంజూరులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి మండలంలో నాలువేల పైచిలుకు అర్హుల జాబితాను ఎంపిక చేశారన్నారు. గత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ లను కనుమరుగు చేసిందన్నారు. బీసీ బంధు, దళిత బంధు పేరుతో ఐదుగు బలహీన వర్గాలను మోసం చేసిందన్నారు. కొద్దిపాటి బీసీ బంధు యూనిట్లలో, సీఎంఆర్ఎఫ్, దళిత బంధు పేరుతో పైసలు దండుకున్నారన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఇప్పటికే 1200 కోట్లు కేటాయించారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అవినీతికి, అవకతవకలకు తావులేకుండా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారన్నారు. గతములో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కమిషన్లు వసూలు చేశారని, ఆధారాలతో నిరూపిస్తామని, కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడినట్లైతే నిరూపించాలని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు చేస్తున్నామన్నారు. ఈ పత్రికా సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, యువజన అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, మండల నాయకులు పూల లచ్చిరెడ్డి, పూదరి వేణుగోపాల్, అందె సురేష్, గట్టు ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశం, మార్క రాజు, కవ్వంపెల్లి సంజీవ్, జిల్లెల రమేష్, దేవేందర్ రెడ్డి, చెందబోయిన రాజు, అనుమోజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్లో ఈ నెల 9 సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. భూ భారతి అవగాహనా సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.



## మహిళా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో పదవతరగతి 2009-10 బ్యాచ్ విద్యార్థినులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. పదిహేను సంవత్సరాల తరువాత కలిసిన వారు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు బూస జమునాదేవి, గుండేటి తరంగిణి, వెంకట లక్ష్మీ, శ్రీలత, దేసి రాణి, లక్ష్మీ, ఉమ, అరుణ లను ఘనంగా సన్మానించారు. అనంతరం పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు.

## జనం సాక్షి ఎడిటర్ రెహమాన్ పై కేసు అప్రజాస్వామికం

**- అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి**

**- తెలంగాణ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య, కొత్తపల్లి**



జనం సాక్షి పత్రిక ఎడిటర్ ముజీబుర్ రెహమాన్‌పై కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ అన్నారు. శనివారం వారు ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అక్రమ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతులను నొక్కడంలో భాగంగానే అక్రమకేసుల బనాయింపు అని అన్నారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతాంగం జరుపుతున్న పోరాటంలో రెహమాన్‌ను బాధ్యుడిగా పేర్కొంటూ ఆయనపై అక్రమ కేసు బనాయించడం సరైంది కాదన్నారు. ఇది ముమ్మాటికీ ప్రశ్నించేవారి గొంతునొక్కడమేనని, బాధ్యతాయుతమైన పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రజలతో పాటు ఆందోళనలో పాల్గొనకపోయినప్పటికీ, రైతుల ఆందోళనకు సంబంధించిన వార్తలు ప్రచురించినందుకు జర్నలిస్టు రెహమాన్ ను ప్రధాన నిందితుల్లో చేర్చడం దుర్మార్గమని అన్నారు. వ్యతిరేక వార్తలపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాలి తప్ప అక్రమంగా కేసులు నమోదు చేయటం సరికాదని సూచించారు. పెద్ద ధన్వాడలో ఇథనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసనలో ప్రత్యక్షంగా రెహమాన్ ఘటనాస్థలిలో లేకపోయినా%ె% ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం కక్ష సాధింపు చర్యలో భాగమన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమే అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నిరసన, వ్యతిరేకతను కళ్లకు కట్టినట్లు ప్రచురించడంతోనే ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకపోకనే ఇటువంటి కక్ష కట్టి అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. పర్యావరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపించి జనం సాక్షి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

## జ్యోతిష శిఖామణి పురస్కారం అందుకున్న దుర్శెడ్ వ్యక్తి


**కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని దుర్శెడ్ వార్డు కు చెందిన వేముల మహేందర్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు శ్రీనివాస జ్యోతిష పరిశోధన మరియు వైద్య జ్యోతిష , వాస్తు శాస్త్ర అంతర్జాతీయ సంస్థ వారు ఇటీవల విజయవాడ జరిగిన ఒక కార్యక్రమంలో ఈ బిరుదు ను వేముల మహేందర్ కు ప్రధానము చేశారు. జ్యోతిష శాస్త్రం లో వారు చేస్తున్న విశేషకృషి ని గుర్తించి వారికి ఈ అవార్డు ప్రధానము చేసినట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంస్థ ఫౌండర్ చైర్ పర్సన్ కుముదవల్లి సముద్రాల, సరస్వతి పుత్రులు మాన్య ఆచార్య సముద్రాల, ఆర్గనైజర్ వెంకట రామయ్య, తో పాటు జ్యోతిష, వాస్తు శాస్త్ర పండితులు తదితరులు పాల్గొన్నారు.

## సంపన్న రైతు దేశానికి గర్వకారణం

**సూర్య, కొత్తపల్లి**



కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11వ రోజు వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా 11వ రోజు కొత్తపల్లి మండల కొత్తపల్లి హవేలీ కమాన్పూర్ గ్రామ రైతులతో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త ఎన్ శ్రీనివాస్ రావు మరియు ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి సస్యరక్షణ శాస్త్రవేత్త గార్లు, మండల వ్యవసాయ అధికారి ఎం కృష్ణ ఏ ఈ ఓ ఎస్ రాము, రాజేంద్రప్రసాద్ గారు మాజీ ఎంపీపీ వాసాల రమేష్ అధ్యక్షులు శంకరయ్య మరియు రైతులు వెంకట్ రెడ్డి చిట్యాల శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## బిజెపి పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు

**సూర్య, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ డైరెక్టర్ సాయిల్ల మహేందర్ బిజెపి పార్టీలో మండల శాఖ సమక్షంలో చేరారు. ఎంపీ కార్యాలయం వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. వారి వెంట టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మల్లేశం, తిరుమల్, శ్రీకాంత్ పార్టీ కండువా కప్పుకున్నారు. సాయిల మహేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలు, పరిపాలన కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి చూసి, వారి నాయకత్వానికి ఆకర్షితులై పనిచేయడానికి పార్టీలో చేరడం జరిగింది అని పార్టీ కోసం పనిచేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ రూరల్ బిజెపి మండలా ధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్, బిజెపి జిల్లా నాయకులు దాసరి రమణారెడ్డి నగునూరు గ్రామ బిజెపి నాయకులు దీపక్తేజ హరికృష్ణ మోహన్ రెడ్డి, రాజు, వినయ్ హరీష్ సంతోష్ అజయ్ అప్రోచ్, అనిల్, సాయి తేజ, మునిందర్, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ నుండి మంటలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మామిళ్ళ వార్డులోని రిలయన్స్ స్టోర్ ముందు పార్కు చేసిన మోటార్ సైకిల్ నుండి ఆదివారం రాత్రి అకస్మాత్తుగా మంటలు వచ్చాయి. ఒక్కసారిగా పార్క్ చేసిన మోటార్ సైకిల్ నుండి మంటలు రావడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు, రిలయన్స్ స్టోర్ లో ఉన్న కొనుగోలుదారులు ఆందోళన చెందారు. వెంటనే రిలయన్స్ స్టోర్ సిబ్బంది ఇతరులు కలిసి మంటలను ఆర్పారు. కాగా మోటార్ సైకిల్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వచ్చాయని భావిస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## 11 వ రోజు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం

**సూర్య, ఇల్లందకుంట**

11 వ రోజు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆదివారం బుజునూర్, సిరిసెడు గ్రామాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యంతో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమాన్ని మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఆదివారం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట %ఉ% వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని బుజునూర్, సిరిసెడు గ్రామాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవికే నుండి జె.విజయ్, సేద్య విభాగ శాస్త్రవేత్త %ఉ% ఏ.ప్రశాంతి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, మమత పాల్గొన్నారు.

